# ఎలగందల్ టైమ్స్

సంపుటి: 02
సంచిక: 209

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | గురువారం 23 జనవరి 2025 | పేజీలు 7





**రోడ్డు భద్రత బ్యానర్ల ఆవిష్కరణ**

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: జాతీయ రోడ్డు భద్రతా మాస ఉత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా రోడ్డు భద్రతకు సంబంధించిన బ్యానర్లు, పోస్టర్లను ఆవిష్కరించారు. తిమ్మాపూర్ మండలంలోని రేణికుంట గ్రామ సభకు హాజరైన మంత్రి బుధవారం ఈ బ్యానర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైన్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి, ఎంవిఐ రవికుమార్ పాల్గొన్నారు.





# ప్రతి లబ్ధిదారుడికి 6 కిలోల సన్నబియ్యం

- అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు సంక్షేమ పథకాల అమలు
- పథకాల అమలుపై ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదు
- దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ ఏమీ లేదు.. అపోహలు, తప్పుడు వార్తలు నమ్మవద్దు
- గ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదు
- కేవలం దరఖాస్తుల స్వీకరణ జాబితా మాత్రమే
- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

“ 2

రాష్ట్రంలోనే చివరి లబ్ధిదారుడి వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్ రుద్రంగి మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నారాయణపూర్‌లో ఏర్పాటు చేసిన గ్రామసభకు హాజరయ్యారు. నారాయణపూర్ రిజర్వాయర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలకు, రైతులకు, రైతు కూలీలకు, నిరుద్యోగులకు , పేదలకు ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం స్వతంత్ర భారతదేశంలో మేలు చేయలేదని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి సుమారు 90 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని, గత 10 సంవత్సరాల కాలంలో ఎప్పుడు ఈ స్థాయిలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, కేవలం 40 వేల కార్డులు మాత్రం అందించారని అన్నారు. వారందరికీ త్వరలోనే సన్నబియ్యం అందిస్తామని చెప్పారు.

\- కరీంనగర్, ఎలగందల్ టైమ్స్

## నారాయణపూర్ రిజర్వాయర్ పనులు పూర్తి చేస్తాం

ప్రభుత్వ పథకాల అమలుకు గ్రామసభల నిర్వహణలో భాగంగా గంగాధర మండలం నారాయణపూర్ లో ఏర్పాటు చేసిన గ్రామ సభకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి హాజరయ్యారు. నారాయణపూర్ రిజర్వాయర్ ను సందర్శించారు. అనంతరం గ్రామసభలో మాట్లాడుతూ గత ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసి తక్కువ ఆయకట్టుకు నీరిచ్చిందని అన్నారు. ఈ ప్రభుత్వం తక్కువ ఖర్చులో ఎక్కువ ఆయకట్టుకు నీరు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నదని తెలిపారు. అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ప్రాజెక్టుల జాబితాలో నారాయణపూర్ రిజర్వాయర్ ను చేరుస్తామని తెలిపారు. ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి అవసరమైన సుమారు 70 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని ప్రకటించారు. ఏడాదిలోగా ప్రాజెక్టు పూర్తిస్థాయిలో ఆయకట్టుకు నీళ్లు అందిస్తుందని అన్నారు. రిజర్వాయర్ ముంపు విషయంలో నారాయణపూర్ ప్రజలకు న్యాయం చేస్తామని తెలిపారు.

# పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించాలి



- 80శాతం మంది పేదరికంతో బాధపడుతున్నారు
- ఏ ప్రభుత్వం వచ్చినా పేదల బతుకులు దుర్భరమే
- తెలంగాణ బీసీ సాధికారత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ స్థాయిలో పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్?డిమాండ్? చేశారు. బుధవారం హైదరాబాద్ లోని బీసీ కార్యాలయం ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. తెలంగాణ వచ్చి పదకొండు సంవత్సరాలు పూర్తయిందన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం లో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు సుమారు మూడున్నర కోట్ల మంది, రాష్ట్ర జనాభాలో 80 శాతం పేదరికంతో బాధపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుంది కానీ, ఏ ప్రభుత్వాలు వచ్చినా కూడా పేద ప్రజల బతుకులు మారడం లేదని వాపోయారు. ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు విద్య వైద్యం అందించాలని కోరారు. రాష్ట్ర ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పథకలు రద్దు చేసి కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా విద్య, వైద్యం ఉచితంగా అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆరోగ్యశ్రీ ఇంకా ఎల్ఓసీలు అవసరం లేదని, ఇందిరమ్మ కళ నెరవేరాలంటే పేదరికం నిర్మూలించాలన్నారు. కొండా దేవయ్య వెంట గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ ఆర్వీ మహేందర్ బీసీ సాధికారత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేవీఆర్ పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇస్తాం

- త్వరలో రేషన్ కార్డుల ద్వారా ప్రతి లబ్ధిదారుడికి 6 కిలోల సన్నబియ్యం సరఫరా
- పథకాల అమలు పట్ల ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదు
- దరఖాస్తులు సమర్పణ కు చివరి తేదీ ఏమీ లేదు,అపోహలు, తప్పుడు వార్తలు నమ్మవద్దు
- గ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదు, కేవలం దరఖాస్తుల స్వీకరణ జాబితా మాత్రమే
- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: రాష్ట్రంలోనే చివరి లబ్ధిదారుడి వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.బుధవారం రాష్ట్ర నీటి పారుదల , పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి రుద్రంగి మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలకు, రైతులకు, రైతు కూలీలకు, నిరుద్యోగులకు , పేదలకు ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం స్వతంత్ర భారతదేశంలో మేలు చేయలేదని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి సుమారు 90 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని, గత 10 సంవత్సరాల కాలంలో ఎప్పుడు ఈ స్థాయిలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, కేవలం 40 వేల కార్డులు మాత్రం అందించారని అన్నారు. జనవరి 26 నాడు ప్రారంభించి రాష్ట్రంలో అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు రేషన్ కార్డు వచ్చే వరకు ప్రక్రియ కొనసాగుతుందని, రాజకీయాలకు అతీతంగా రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తు చేసిన, మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసినా, గ్రామ సభలలో దరఖాస్తు ఇచ్చిన విచారించి అర్హత మేరకు కార్డులు మంజూరు చేస్తామని అన్నారు. గ్రామ సభలో ప్రకటించే ప్రాథమిక జాబితాలో పేరు లేని పక్షంలో దరఖాస్తు సమర్పిస్తే అర్హతను పరిశీలించి రేషన్ కార్డు మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలు మండల కేంద్రాలు మున్సిపాలిటీలలో ఉన్న ప్రజాపాలన కేంద్రాలలో కూడా దరఖాస్తులు సమర్పించవచ్చని మంత్రి పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు ప్రస్తుతం దొడ్డు బియ్యం సరఫరా అవుతున్నాయని, వీటిని చాలా మంది తినడం లేదని, నూతన రేషన్ కార్డుల జారీ తరువాత ప్రతి ఒక్కరికి 6 కీలోల నాణ్యమైన సన్న బియ్యం రేషన్ కార్డుల ద్వారా సరఫరా చేస్తామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఉన్న సమయంలో సాచురేషన్ పద్ధతిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మించామని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మరోసారి ఇందిరమ్మ ఇండ్లు పథకం ప్రారంభిస్తున్నామని, స్థానిక ఎమ్మెల్యే సొంత ఊరు కాబట్టి ఇక్కడ 100 శాతం అర్హులకు మొదటి దఫా లోనే ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు.

ప్రస్తుతం సొంత జాగా ఉండి ఇండ్లు లేని వారికి 5 లక్షల రూపాయలు అందిస్తున్నామని, ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి 6 లక్షల సహాయం అందజేయ బోతున్నామని అన్నారు. రైతు భరోసా కింద రైతులకు అందే సహాయం 20 శాతం పెంచి ఎకరానికి 12 వేల రూపాయలు అందజేస్తామని, వ్యవసాయ యోగ్యమైన భూమికి పంట వేసిన వేయకుండా రైతు భరోసా అందుతుందని అన్నారు.

భూమిలేని కూలీలకు స్వతంత్ర భారతదేశంలో ఎక్కడ లేని విధంగా రైతు కూలీల కుటుంబాలకు 12 వేల రూపాయలు ఇస్తున్నామని తెలిపారు. ఈ నాలుగు పథకాలను గ్రామసభలు నిర్వహించే ప్రజల సమక్షంలోనే లబ్ధిదారులను ఎంపిక చేసి జనవరి 26 నుంచి అమలు చేస్తామని, అర్హులైన చివరి వ్యక్తి వరకు లబ్ధి జరుగుతుందని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని, గ్రామ సభలలో ప్రతిపక్ష పార్టీ నాయకులు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని కోరారు. జనవరి 26 నుంచి ప్రారంభించి అర్హత ప్రకారం రేషన్ కార్డులను అందరికీ జారీ చేస్తామని అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, రుద్రంగి గ్రామ ప్రజలు తమ బిడ్డను ఎమ్మెల్యేగా గెలిపించాలని చేసిన కృషి ఫలితంగా తాను నేడు ఎమ్మెల్యే అయ్యానని అన్నారు. 43 వేల 100 ఎకరాలకు సాగు నీరు అందించే రుద్రమ్మ ప్రాజెక్టు ను మొదటి ప్రాధాన్యత లో పెట్టామని, ఈ పనులను త్వరలో ప్రారంభం అయ్యేలా చూడాలని ఆయన మంత్రిని విజ్ఞప్తి చేశారు. రుద్రంగి మండలం మానాల లో పాత చెరువు కొత్త చెరువుకు లిఫ్ట్ అందించే త్రాగు, సాగు నీటికి ఇబ్బందులు ఉండవని , మంజూరు చేయాలని మంత్రికి వినతిపత్రం అందించారు. ప్యాకేజీ 9 లో మలక్ పేట్ రిజర్వాయర్ లో టీఎంసి నీళ్లు నింపామని, 25 కోట్లు విడుదల చేస్తే అప్పర్ మానేరు కు నీళ్లు తీసుకుని వెళ్ళవచ్చని , ఈ నిధులను ప్రాధాన్యత క్రమంలో విడుదల చేయాలని ప్రభుత్వ విప్ కోరారు. వేములవాడ, తిప్పా పూర్, కథలాపూర్ బస్టాండ్ ఆధునికరణ కు నిధులు మంజూరు చేయాలని రవాణా శాఖ మంత్రిని కోరారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రుద్రంగి మండల కేంద్రంలో ప్రాథమికంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 103 , రైతు భరోసా క్రింద 1927 , నూతన రేషన్ కార్డుల కోసం 802, ఇందిరమ్మ ఇండ్ల కోసం 1375 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. దరఖాస్తుల సమర్పించని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి అర్హత మేరకు పథకాలు అమలుకు చర్యలు చేపట్టామని అన్నారు.

# నారాయణపూర్ రిజర్వాయర్ పనులు పూర్తి చేస్తాం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ప్రభుత్వ పథకాల అమలుకు గ్రామసభల నిర్వహణలో భాగంగా గంగాధర మండలం నారాయణపూర్ లో ఏర్పాటు చేసిన గ్రామ సభకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి హాజరయ్యారు. నారాయణపూర్ రిజర్వాయర్ ను సందర్శించారు. అనంతరం గ్రామసభలో మాట్లాడుతూ గత ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసి తక్కువ ఆయకట్టుకు నీరిచ్చిందని అన్నారు. ఈ ప్రభుత్వం తక్కువ ఖర్చులో ఎక్కువ ఆయకట్టుకు నీరు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నదని తెలిపారు. అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ప్రాజెక్టుల జాబితాలో నారాయణపూర్ రిజర్వాయర్ ను చేరుస్తామని తెలిపారు. ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి అవసరమైన సుమారు 70 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని ప్రకటించారు. ఏడాదిలోగా ప్రాజెక్టు పూర్తిస్థాయిలో ఆయకట్టుకు నీళ్లు అందిస్తుందని అన్నారు. రిజర్వాయర్ ముంపు విషయంలో నారాయణపూర్ ప్రజలకు న్యాయం చేస్తామని తెలిపారు. నారాయణపూర్ లో నాలుగు ప్రభుత్వ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం వర్తించేలా చూస్తామని తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగును నింపేందుకు తమ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని వివరించారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న వారందరికీ కార్డు అందుతుందని తెలిపారు. దేశంలో మరెక్కడా లేనివిధంగా తెలంగాణలో ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామని, ఈనెల 26న మరో నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టామని వివరించారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని, ఎవరూ ఆందోళన చెందవద్దని తెలిపారు.

### జనవరిలోనే ఎల్లంపల్లి జలాలు విడుదల

గతంలో ఎప్పుడూ లేనివిధంగా జనవరి మాసంలోనే నారాయణపూర్ జలాశయానికి ఎల్లంపల్లి నీరును విడుదల చేశామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మెట్ట ప్రాంతంగా ఉన్న చొప్పదండి నియోజకవర్గంలో జల యజ్ఞంలో భాగంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నారాయణపూర్ జలాశయానికి శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. 90 శాతం పనులు కూడా పూర్తి చేసిందని అన్నారు.

మిగిలిన 10 శాతం పనులను గత సర్కారు పట్టించుకోలేదని అన్నారు. నారాయణపూర్ జలాశయం పనులన్నీ పూర్తి చేస్తామని, మిగిలిన ఆయకట్టుకు కూడా నిరందిస్తామని వివరించారు. ప్రభుత్వ పథకాల కోసం ప్రజలు గతంలో సమర్పించిన దరఖాస్తులన్నీ పరిగణలోకి తీసుకున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అర్హులుగా ఉన్న వారి పేరు గ్రామసభలో లేకపోతే అక్కడే దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. చాలా ఏళ్లుగా పెండింగ్లో ఉన్న రేషన్ కార్డుల ప్రక్రియ త్వరలో పూర్తవుతుందని వివరించారు.

# సైకిళ్లు పంపిణీ చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇందుర్తి పాఠశాలలోని పేద విద్యార్థులకు సైకిళ్లను, పలువురు మహిళలకు కుట్టు మిషన్ లను బుధవారం రోజున కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ముఖ్యంగా పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని ఉద్దేశంతో, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులను గుర్తించి కరీంనగర్ క్లబ్ ఆధ్వర్యంలో ఐదుగురు విద్యార్థినీలకు సైకిళ్లను, అలాగే పదిమంది నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లను కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందని రోటరీ క్లబ్ అధ్యక్షులు గోరిట్యాల వెంకట కిషన్ ఈ సందర్భంగా తెలిపారు. ఇలాగే మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పాక పవన కృష్ణ, మాజీ గవర్నర్ డీకే ఆనంద్ , రాజిరెడ్డి ,చిట్టి రామారావు మాజీ కార్పొరేటర్, జి ఆనంద్ కుమార్, పి .తిరుపతి ,ఆలిఫ్ ఖాన్ తదితరులు



పాల్గొన్నారు. ఇందుర్తి పాఠశాల విద్యార్థుల కోసం అడిగిన వెంటనే సైకిళ్లను అందించిన రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు పాఠశాల ఉపాధ్యాయులు బి. ఓదెల్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

# సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చర్యలు

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన వార్డు సభల్లో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను ప్రభుత్వానికి పంపి ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విధంగా కృషి చేస్తామని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ 33 వ డివిజన్ భగత్ నగర్ పోలీస్ క్వాటర్స్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం రోజు ప్రభుత్వ చేపట్టిన ప్రజాపాలన వార్డు సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ ప్రధాన సంక్షేమ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ప్రజల్లో వ్యక్తం అయిన పలు సందేహాలను తీర్చి...దరఖాస్తు దారులకు పలు సూచనలు చేశారు. వార్డు సభలో వార్డు ఆఫీసర్, అధికారులకు దరఖాస్తుల స్వీకరణ పై ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్బంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నగర వ్యాప్తంగా 60 డివిజన్ లలో రెండు రోజులు ప్రజల నుండి కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ బరోసా




దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ చేపట్టామని తెలిపారు. మొదటి రోజు 1 వ డివిజన్ నుండి 30 వ డివిజన్ వరకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగిసిందని... ఈ రోజు 31 నుండి 60 డివిజన్ వరకు దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. ఇందులో భాగంగా నే మేము ప్రాతినిధ్యం వహిస్తున్న 33 వ డివిజన్ లో ప్రజాపాలన వార్డు సభ నిర్వహించి దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. సంక్షేమ పథకాలకు ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ పరిశీలనకు పంపిస్తామని తెలిపారు. అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నూతన విద్యా విధానం రాజ్యాంగ స్ఫూర్తికి ప్రమాదకరం

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: రాజ్యాంగ స్ఫూర్తికి అంత్యంత ప్రమాదకరంగా జాతీయ నూతన విద్యా విధానమని, దీని రద్దుకై విద్యార్థులు ఉద్యమించాలని, ఫిబ్రవరి 9, 10 తేదీల్లో హైదరాబాద్ లో జరిగే ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాలను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిలుపునిచ్చారు.దబుధవారం స్థానిక కరీంనగర్ జిల్లాలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాల కరపత్రాలను ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్బంగా మచ్చ రమేష్ మాట్లాడుతూ కేంద్ర మోడీ ప్రభుత్వం జాతీయ నూతన విద్యావిధానం -2020 పేరుతో విద్యను పూర్తిగా తమ ఆధిపత్యంలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తూ విద్య కేంద్రీకరణ, కార్పోరేటీకరణ, వ్యాపారీకరణను, కాషాయికరణను ప్రోత్సహించే నిర్ణయాలు చేస్తున్నదని, నేడు దేశంలో నూతన విద్యావిధానం పేరుతో యూనివర్శిటీల స్వయం



ప్రతిపత్తి దెబ్బ తీసే ప్రయత్నం కేంద్ర బీజేపీ మోడీ ప్రభుత్వం చేస్తున్నాదని ఆయన విమర్శించారు. యూనివర్శిటిలను మూడు, నాలుగు రకాలుగా విభజన చేసి విద్యను కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ, కమర్షలైజేషన్, కాషాయికరణ చేస్తుందని దానికి నిదర్శనం మొన్న విడుదల చేసిన 'యూజీసీ' ప్రతిపాదనలని ఆయన అన్నారు. ఈ విధానాలు ప్రభుత్వం విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని అయన ఆరోపించారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఆరెస్సెస్ ఎజెండా అమలుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని, ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారినే యూనివర్శిటీలలో నియమాకాలు చేస్తుందని అన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 10 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండా, జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించకుండా ఎలా ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షిస్తారని ప్రశ్నించారు. నూతన విద్యావిధానం, విశ్వవిద్యాలయాల ఫండ్ కట్స్, ఫెలోషిప్స్ ఇవ్వకపోవడం, ఖాళీలు భర్తీ చేయకుండా ఉండడం, యూనివర్శిటీలలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడంపై ఉద్యమించాలని ఆయన కోరారు. నూతన జాతీయ విద్యా విధానంలో ఎక్కడ కూడా ఉచిత విద్య అనే పదాన్ని కూడా పొందుపరచకుండా నూతన జాతీయ విద్యా విధానంలో పేదవారికి ఉచిత విద్యా లేనట్టేనని అయన పేర్కొన్నారు. మొదలగు వారి జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు.

## జిటిఏ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బండి సంజయ్



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖచే ముద్రించిన 2025 సంవత్సర డైరీ, క్యాలెండర్ లను బుధవారం రోజున కరీంనగర్లోని పార్లమెంటు కార్యాలయంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో జిటిఏ కరీంనగర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుజాన్ సుధాకర్, మోతె చంద్రశేఖర్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు గాజుల రవీందర్, కోశాధికారి శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు ఎం శ్రీనివాస్ గారు,అభిషేక్ ,కోశాధికారి శ్రీనివాస్ , మహిళా కార్యదర్శి సిహెచ్ ప్రమీల , రాజేందర్, రమేష్ రెడ్డి, ప్రసాదరావు, తిరుపతి, ఆనందం,అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు జామెట్రిక్ బాక్సుల వితరణ

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:ప్రభుత్వ పురాతన ఉన్నత పాఠశాల కరీంనగర్ లో బుధవారం తొమ్మిదవ మరియు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పానుగంటి కనిష్క జన్మదినం సందర్భంగా 65 మందికి జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ జామెట్రిక్ బాక్సుల వితరణ చేసారు. గత 12 సంవత్సరాలుగా మేము సైతం స్వచ్ఛంద సంస్థను నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న వారికి చేయూత అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ చాంద్, ఉపాధ్యాయులు జూపల్లి జగదీశ్వర్ రావు, తవుటు లింగారెడ్డి ,మ్యాడారపు వసుందర, జక్కు కృష్ణమూర్తి గౌడ్ , అనసూరి నటరాజు, మాలోతు ప్రవీణ్, పోలోజు పద్మజ,కోట మాధురి,పల్లె తిరుపతి రెడ్డి, జేరిపోతుల దివాకర్, ఫయాజ్ ఆలీ,సూర్యనారాయణ రెడ్డి, శివాజీ,రాజు, హరికృష్ణ,ఠాగూర్,సంపత్,సునంద బాలయ్య,సునంద, ఆనందం,తిరుపతి, ప్రకాష్,పవన్, రఘు,రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మాపూర్, నాగారంలలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ తలపెట్టిన లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయుట కోసం హుస్నాబాద్ మండలం ఉమ్మపూర్ గ్రామంలో బుధవారం నాడు ఎమ్మార్పీఎస్ తాత్కాలిక కమిటీని స్టేట్ కమిటీ మెంబర్, ఎంఈఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ముక్కెర సంపత్ కుమార్ మాదిగ నేతృత్యంలో మండల అధ్యక్షుడు కొలుగూరి అశోక్ మాదిగ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బెజ్జంకి విశ్వనాథం మాదిగ, ప్రధాన కార్యదర్శిగా గుగ్గిళ్ళ సాగర్ మాదిగ, ఉపాధ్యక్షులుగా వాటు శ్రావణ్ మాదిగ, గుగ్గిళ్ళ మల్లేష్ మాదిగ, సదానందం, మేరుగు రమేష్, గుగ్గిళ్ళ రమేష్, గౌరవ అధ్యక్షులుగా బెజ్జంకి బాబు మాదిగ, బెజ్జంకి రాజయ్యలను ఎన్నుకున్నారు.

## బొమ్మనపల్లిలో టిబి వ్యాధిపై అవగాహన...

చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో టీబి వ్యాధిపై టిబి అలెర్ట్ ఇండియా కమ్యూనిటీ కోఆర్డినేటర్ బి పారిజాతం మాట్లాడుతూ ఈ సందర్భంగా రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం ఆకలి లేకపోవడం బరువు తగ్గడం ఇలాంటి లక్షణాలు ఉన్నప్పుడు దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేపించుకోవాలి అన్నారు.వ్యాధి ఉన్నట్లయితే ఉచితంగా మందులు ఇస్తామని,బొమ్మనపల్లి గ్రామంలో ఈ విధమైనటువంటి లక్షణాలు ఎవరికైనా కనిపించినా గ్రామ ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.100రోజులు టిబి అవగాహన కార్యక్రమం కూడా గ్రామాల్లో చేయడం జరుగుతుందన్నారు.పూర్తిగా బొమ్మనపల్లి గ్రామాన్ని టిబి రహిత గ్రామంగా చేయాలని ఉద్దేశించి గ్రామంలో అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ సువిశాల,పంచాయతీ కార్యదర్శి నాగరాజు,మాజీ సర్పంచ్ భూమిరెడ్డి,ఎం ఎల్ హెచ్ పి గిరిజ,ఎంపీహెచ్ఏఎఫ్ జి ధనలక్ష్మి, జి స్వరూప,ఆశ వర్కర్స్ గ్రామపంచాయతీ సిబ్బంది టీవీ చాంపియన్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## పిల్లల ప్రవర్తనలో మార్పులను గుర్తించాలి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: మనోవికాస్ నగర్ సికింద్రాబాద్ లోని జాతీయ సంస్థ ఎన్.ఐ.ఈ.పి.ఐ.డి. మరియు ఆర్.సి.ఐ. ఆధ్వర్యంలో మేధో వికాస వైకల్యాలు కలిగిన వ్యక్తి ప్రవర్తనలో సవరణ అనే అంశంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో ఉత్తీర్ణత సాధించిన పి.హెచ్.డి. రిసెర్చ్ స్కాలర్ అట్ల స్వప్న ఎన్.ఐ.ఈ.పి.ఐ.డి. ప్రిన్సిపాల్ గణేష్ షేర్ గారె చేతుల మీదుగా సర్టిఫికేట్ ను అందుకున్నారు. ఎన్.ఐ.ఈ.పి.ఐ.డి. ప్రత్యేక విద్యా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరంతర పునరావాస విద్యా కార్యక్రమం లో పి.హెచ్.డి. రిసెర్చ్ స్కాలర్ అట్ల స్వప్న పాల్గొన్నారు. స్వప్న మాట్లాడుతూ పిల్లల ప్రవర్తన లో మార్పులను ముందుగానే గుర్తించి సరైన శిక్షణ ద్వారా పిల్లలకు మంచి భవిష్యత్తును అందించగలుగుతామని వికలాంగుల హక్కుల చట్టం జీవితాలను గడపవచ్చని తెలుపుతుందని అన్నారు.

## సిబ్స్ అకాడమీ ఫౌండర్ స్వప్నరావుని అభినందించిన బండి సంజయ్



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: సిబ్స్ ఫౌండర్ స్వప్నరావు గారు గత 15 సంవత్సరాలు గా కాసామెటలజీ రంగం లో మహిళ సాధికారత కోసం ఉచిత స్కిల్ డెవోలోప్మెంట్ సెమినార్ లు నిర్వహించి ఎంతో మంది మహిళల వృద్ధికి కృషి చేశారు. ఇన్ని రోజులు గా తన సేవలని గుర్తించిన ప్రముఖ అమెరికన్ యూనివర్సిటీ ఈ నెల 10 న చెన్నై లో గౌరవ డాక్టరేట్ ని ఇచ్చి గౌరవించడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి గారిని కలిసిన సందర్భంలో ఒక ఎస్ హెచ్ జి - మెంబెర్ గా తను చేస్తున్న కృషికి, సాధించిన విజయాలకి స్వప్నరావు గారిని అభినందించి, భవిష్యత్ లో కూడా మహిళల కోసం మరిన్ని కార్యక్రమాలు చేయాలని చెప్పారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: నగరంలోని 54 మరియు 60 డివిజన్లలో ప్రజా పాలన డివిజన్ సభల్లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. సభల్లో స్వయంగా సుడా చైర్మన్ లబ్ది దారుల నుండి దరఖాస్తులు తీసుకొని వారి యొక్క అనుమానాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులందరికి ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డులు ఇవ్వటమే లక్ష్యంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అధికారులు ప్రకటించిన లిస్టులో పేరు లేకపోతే రానట్టు కాదని మళ్లీ ఇప్పుడు దరఖాస్తు చేసుకున్న గాని వార్డు అధికారికి గాని మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాగాని మళ్లీ పరిశీలించి అర్హులందరికీ ఇవ్వడం జరుగుతుందని నరేందర్ రెడ్డి అన్నారు. పదేళ్లలో ఒక్క ఇల్లు ఇవ్వకుండా ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా ఏముఖం పెట్టుకొని పని చేసే ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ నాయకులు విమర్శిస్తున్నారని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఈ ప్రభుత్వం




ఆదుకుంటుందని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమాలలో టిపిఎస్ తేజస్విని,వార్డు అధికారులు మోసిన్,శ్రీనివాస్,ఎండి తాజ్, కార్పొరేటర్లు ఇఫ్రాన్ తహర్,వాల రమణారావు,కలిమొద్దిన్,పెద్దిగారి తిరుపతి,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో పూర్తిగా అక్రమాలు, అవకతవకలు జరిగాయని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజులు ఒక ప్రకటనలో తీవ్రంగా ఆరోపించారు. కరీంనగర్ నగరంలో ఇండ్ల కోసం సర్వే చేసినటువంటి అధికారులు పూర్తిగా అర్హులను కాకుండా వారికి ఇష్టం వచ్చిన వారిని ఎంపిక చేయడం ఏంటని ప్రశ్నించారు. బహుళ అంతస్తులు ఉన్న వారిని కూడా ఈ లబ్ధిదారుల లిస్టులో పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు.. తూతూ మంత్రంగా ఏదో ఎంక్వయిరీ చేసినామంటే చేసినామనే విధంగా అధికారులు వ్యవహరించార ని ఇందులో పేదవారు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పాలన కార్యక్రమం జరిగే ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు అర్హుల లిస్టు అని గోడలకు అతికేసి చేతులు దులుపుకున్నారని మళ్లీ




రీ సర్వే చేస్తే 20% మంది కూడా అర్హులు ఉండరని ఇది ప్రభుత్వాన్ని ప్రజలను అధికారులు తప్పుదోవ పట్టించడమేనని వారు విమర్శించారు. ఒక్కో డివిజన్లో 100 నుండి 500 వరకు అర్హుల లిస్టును చూస్తే అధికారుల పనితనం మనకు కనబడుతుందని అన్నారు. కరీంనగర్ నగరంలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే అసబద్ధంగా ఉందని సరైన జవాబిదారితనం అధికారుల వద్ద లేదని సర్వేలో జరిగిన అక్రమాలపై విచారణ జరపాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ యొక్క లబ్ధిదారుల ఎంపిక ఏ విధంగా చేశారో అధికారులు చెప్పాలని వారు కోరారు.

# గన్నేరువరం గ్రామంలో గ్రామసభ రచ్చ రచ్చ

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: గ్రామసభ అర్హులైన వారిని ఎంపిక చేయడానికి పెట్టాలి తప్ప ప్రజలను ఆందోళన పెట్టాల్సిన దానికి కాదు, సెలెక్ట్ చేసి గ్రామ సభ పెట్టడం ఏమిటి అందులో అర్హులు ఉన్నారా అనర్హులు ఉన్నారాఅర్హులైన వారికి అందజేయాలని అధికారులను కోరి, గన్నేరువరం గ్రామ ప్రజల పక్షాన నిలుస్తామన్న బిఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు, వివేకానంద యూత్ అధ్యక్షుడు గూడూరి సురేష్కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని, రైతు రుణమాఫీ కూడా మండలంలో 40 శాతం పూర్తి కాలేదని, మళ్లీ ప్రజలను సర్వేల పేరుతో ఎన్నికల ముందు డ్రామా అని, అర్హులైన వారికి ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు



ఇదివరకు రెండు సార్లు అప్లికేషన్లు పెట్టినా కూడా మళ్లీ కొత్తగా పెట్టుకోమని ప్రజలను ఆందోళన పరుస్తున్నారు ఆత్మీయ భరోసా లొ ప్రజలకు అన్యాయం ఇందిరమ్మ ఇండ్ల లో క్లారిటీ లేకుండా ప్రజలను మభ్య పెట్టడం సరికాదు రేషన్ కార్డుల్లో పేద ప్రజలకు అన్యాయం రెండు సర్వేల్లో చాలామంది అప్లికేషన్ పెట్టుకోగా ఏ ప్రాతిపదికన అర్హులను సెలెక్ట్ చేశారు తెలుపాలని కోరారు గన్నేరువరం గ్రామసభలో యువ నేత గూడూరు సురేష్ అధికారులను కోరారు.

# ఇందిరమ్మ ఇండ్లపై ఇంత మోసమా..?

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ః ఇందరమ్మ ఇండ్లపై ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ కార్పొరేటర్ ఎడ్ల సరిత%-%అశోక్ మండిపడ్డారు. ఇందిరమ్మ పథకంపై లోపాలను నిరసిస్తూ కరీంనగర్‌లో ఎడ్ల సరిత%-%అశోక్ వారి ఇంట్లో కళ్లకు గంతలు కట్టుకొని గాంధీగిరి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఖరిని తుర్పార పట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ నగర ప్రజలు సమస్యలు ఎవరికీ చెప్పుకోవాలో అర్థం కావడం లేదని, కాంగ్రెస్ నాయకుల్లారా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఉనికి కోసం కొట్లాడుతున్నారు తప్ప సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రజలకు దిక్కు ఎవరు అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి పెద్ద సంఖ్యలో తరలివచ్చి వార్డు సభల్లో ప్రజలు దరఖాస్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పేదలకు అన్యాయం చేస్తున్నారని, మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రేషన్? కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, కూలీలు సాయం కోసమే కాకుండా గ్యాస్ సబ్సిడీ, ఉచిత విద్యుత్ పై కూడా ప్రజలు దరఖాస్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. వార్డులో రెండు లిస్టులు వచ్చాయని, ఇందిరమ్మ యాప్‌లో పేరు ఉన్నా లిస్ట్‌లో మాత్రం



లేకుండా పోయాయని, ప్రభుత్వానిది ఇదేం తీరు నిరసన వ్యక్తం చేశారు. ప్రజలంతా అయోమయంలో ఉన్నారని, వారికి అభయ హస్తం చూపాలని కోరారు.

నగరంలో ప్రజలు సమస్యలు చెప్పుకోవడానికి కాంగ్రెస్ నాయకులు ఒక ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఒక మంత్రిమో పథకాల కోసం తెల్లకాగితం మీద దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తే, మరో మంత్రి ఈ ప్రక్రియ ఎప్పటికీ ఉంటుందని మభ్యపెడుతున్నారని ఆరోపించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లతోపాటు అన్ని పథకాలను మంజూరు చేయాలని, వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతామని ఎడ్ల సరిత%-%అశోక్? స్పష్టం చేశారు.

# గందరోళంగా ప్రజాపాలన గ్రామసభలు

చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్ః కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా పథకాల ముసాయిదా జాబితాల్లో అనర్హుల పేర్లు ఎలా నమోదు చేశారని వివిధ గ్రామాలలో జరిగిన ప్రజాపాలన గ్రామ సభల్లో ప్రజలు,నాయకులు అసహనం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బుధవారం మండలంలోని ముదిమాణిక్యం రైతు వేదికలో ప్రత్యేక అధికారి తహశీల్దార్ ఎం రమేష్ అధ్యక్షతన,నవాబుపేటలో ప్రత్యేక అధికారి ఎఓ రాజుల నాయుడు అధ్యక్షతన రైతు వేదికలో గ్రామ సభ నిర్వహించారు, గాగిరెడ్డిపల్లె,లంబాడీపల్లి,సీతారాంపూర్ గ్రామాల్లో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు.ఈ క్రమంలో నవాబుపేటలో రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం,ఇందిరమ్మ ఇళ్ల ముసాయిదా జాబితాలో లబ్ధిదారుల పేర్లను అధికారులు చదువుతుండగా బిఆర్ఎస్ నాయకులతో పాటు వివిధ పార్టీల నాయకులు,గ్రామ మహిళలు,ప్రజలు ఒక్కసారిగా అసంతృప్తిని వ్యక్తం చేశారు.జాబితాలో



అనర్హుల పేర్లు ఎలా నమోదు చేశారని అధికారులు,కాంగ్రెస్ నాయకులను నిలదీశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇళు ,,,రైతు భరోసా పథకాలకు లబ్దిదారులు ఎంపిక ప్రక్రియకు ప్రజలు,వివిధ పార్టీల నాయకులు అర్హులైన లబ్ధదారుల పేర్ల ఎంపికకు సహకరించాలని కోరారు. జాబితాల్లో పేర్లు రాని వారు అధికారులకు దరఖాస్తులు ఇవ్వాలన్నారు.అయినప్పటికీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తు, అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారుదసభలో మహిళలు ప్రజలు నిరసన తెలిపారు.

## "గణతంత్ర భారత్ - జాగృత భారత్" సెమినార్ వాల్ పోస్టర్ విడుదల




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ః 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 26 తేదీన తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో "గణతంత్ర భారత్ - జాగృత భారత్" పేరిట హైదరాబాద్ లోని తెలంగాణ సారస్వత పరిషత్ లో సెమినార్ జరిగే వాల్ పోస్టర్ ను బుధవారం కరీంనగర్లోని శాతవాహన యూనివర్సిటీ లో మరియు %వా==% పీజీ కాలేజ్ లో పోస్టర్?ను ఆవిష్కరించారు. ఈ సెమినార్ లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత కీలకోపన్యాసం చేయనున్నారని తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం ప్రతినిధులు తెలిపారు. జ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించడం, సవాళ్లు, కేంద్ర రాష్ట్ర సంబంధాలు, మహిళా సాధికారత, మైనారిటీలు, బలహీన వర్గాలు, కులగణన వంటి మొత్తం 16 అంశాలపై ఈ సెమినార్ లో చర్చించనున్నారని చెప్పారు. భారత రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టేందుకు, ఫలాలను మరింత విస్తృతంగా అన్ని వర్గాల ప్రజలకు దక్కేందుకు ప్రజలందరి భాగస్వామ్యం అవసరమని, ఆ దిశగా జరుగుతున్న ప్రయత్నంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ సెమినార్ లో ప్రజాస్వామికవాదులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య రాష్ట్ర నాయకులు పసుల చరణ్, బండారి శ్రీనివాస్ గౌడ్, సిద్ధంశెట్టి సాజన్, ఎంఏ రజీ , చుక్క శ్రీనివాస్ , సంతోష్, బొంకూరి మోహన్, రత్నాకర్, పవన్? తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# మూడు డిమాండ్ల అమలు కోసం ఉద్యమం

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ః జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటం, రాజ్యాంగ పుస్తకం, ప్రియాంబుల్ (పీటిక)చదవడం ఈ మూడు డిమాండ్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో లక్ష పోస్ట్ కార్డులు రాస్తున్నట్లు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాళ్ళ నరేశ్? తెలిపారు. బుధవారం కరీంనగర్? జిల్లా కేంద్రంలోని ప్రెస్ భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటం, రాజ్యాంగ పుస్తకం, ప్రియాంబుల్ ( పీఠిక)చదవడం వంద శాతం 100% సందర్భోచితమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవానికి...గణతంత్ర దినోత్సవానికి ఎంతో తేడా ఉందన్నారు. స్వాతంత్ర దినోత్సవం అంటే దేశానికి వచ్చిందని,గణతంత్ర దినోత్సవం అంటే మనిషికి స్వాతంత్రం వచ్చిందని చెప్పారు. పోస్ట్ కార్డు ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ అంశాల మీద జిల్లా కలెక్టర్, మండల తహసీల్దార్లకు వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

## వాగేశ్వరి కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ సిరాజుద్దీన్‌కు పీహెచ్‌డీ

వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో కంప్యూటర్



సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ) విభాగంలో పని చేస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్ మహ్మద్ సిరాజుద్దీన్‌కు పీహెచ్‌డీ లభించింది.


జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్శిటీ హైదరాబాద్ (జెఎన్?టీయూహెచ్?) నుంచి డిగ్రీని పొందారు. ఆయన పీహెచ్‌డీ సమర్పించారు. "మాలిషియస్ ఫ్రీ డేటా ఫార్వార్డింగ్ స్ట్రాటజీ ద్వారా వైర్‌లెస్ సెన్సార్ నెట్‌వర్క్‌లలో భద్రతను పెంచడం" అనే పేరుతో థీసిస్ జెఎన్?టీయూహెచ్? జగిత్యాలలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ డాక్టర్. బీ సతీష్ కుమార్ మార్గదర్శకత్వంలో తన పరిశోధనను నిర్వహించారు. తన పరిశోధనా ప్రయాణంలో, మహమ్మద్ సిరాజుద్దీన్ ప్రఖ్యాత అంతర్జాతీయ పత్రికలు, సమావేశాల్లో అనేక ముఖ్యమైన పరిశోధనా వ్యాసాలను ప్రచురించారు.

# చారిత్రాత్మక నిర్ణయానికి రేపు శ్రీకారం

- **కరీంనగర్‌లో 2,660 ఇండ్లకు ఇకపై ప్రతిరోజు 24 రోజులపాటు మంచి నీళ్ల సరఫరా**
- **తెలుగు రాష్ట్రాల్లో రోజంతా మంచినీరందించే నగరంగా రికార్డు సృష్టించనున్న కరీంనగర్**
- **ముఖ్య అతిథిగా రానున్న కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్**
- **కరీంనగర్ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్, మేయర్ సునీల్ రావు**

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోజంతా మంచి నీళ్లను సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, నగర మేయర్ సునీల్ రావు ఈ దిశగా తొలి అడుగు వేయబోతున్నారు. పైలెట్ ప్రాజెక్టుగా కరీంనగర్ లోని హౌజింగ్ బోర్డు కాలనీ పరధిలోని 2,660 ఇండ్లకు ఇకపై ప్రతిరోజు 24 గంటలపాటు తాగునీటిని సరఫరా చేసేందుకు సిద్దమయ్యారు. ఇప్పటి వరకు దేశంలోని ఒకటి, రెండు పట్టణాల్లో మాత్రమే ఇటీవల 24 గంటలపాటు తాగునీటి సరఫరా ఇచ్చే కార్యక్రమాలు ప్రారంభయ్యాయి. చండీగఢ్ లోని మణిమజ్రా పట్టణంలో గత ఏడాది ఆగస్టులో 24/7 గంటలపాటు తాగునీటిని సరఫరా చేసే కార్యక్రమాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాల్లోని ఏ పట్టణంలో కూడా 24 గంటలపాటు నిరంతరాయంగా మంచి నీటిని సరఫరా చేస్తున్న దాఖలాల్లేవు. కరీంనగర్ ఆ రికార్డును సాధించబోతోంది. రేపు (ఈనెల 24న) కరీంనగర్ కార్పొరేషన్ లో పైలెట్ ప్రాజెక్టు కింద ఐదు డివిజన్లో 4,055 ఇళ్లకు 24 గంటల పాటు తాగునీటిని అందించాలనే ఆశయం నెరవేరడానికి అంకురార్పణ జరగబోతోంది. ఈ కార్యక్రమానికి కేంద్ర పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ముఖ్య అతిథిగా రానున్నారు. ఈ సందర్భంగా ఖట్టర్ 2,200 ఇళ్లకు 24 గంటల పాటు తాగునీటిని అందించే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఆ తరువాత కొద్దిరోజుల్లోనే హౌజింగ్ బోర్డులో పరిధిలోని 4,055 ఇండ్లకు నిరంతరాయంగా మంచి నీళ్లు సరఫరా కానున్నాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారంతో నగర మేయర్ సునీల్ రావు ఆధ్వర్యంలో రూ.18 కోట్ల వ్యయంతో చేపట్టిన నిరంతరాయ మంచి నీటి సరఫరా పనులన్నీ పూర్తయ్యాయి. తద్వారా తెలుగు రాష్ట్రాల్లోనే ఎక్కువ ఇళ్లకు 365 రోజులపాటు తాగునీటిని అందించిన కరీంనగర్ కార్పొరేషన్ కు దక్కబోతోంది. దీంతోపాటు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను కూడా మనోహర్ లాల్ ఖట్టర్ ప్రారంభించబోతున్నారు. అందులో భాగంగా అంబేద్కర్ స్టేడియంలో రూ.22 కోట్లతో నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్, అనుబంధ పనులను, రూ.8.2





కోట్లతో మల్టీపర్పస్ స్కూల్ లో చేపట్టిన పార్క్ పనులను, రూ.1.10 కోట్ల వ్యయంతో నిర్మించిన రాజీవ్ పార్క్ అభివృద్ధి పనులను, నగరంలోని అంబోతు వీర్యం కేంద్రం వద్ద పద్మా నగర్ లో రూ.14 కోట్లతో నిర్మించిన 'ఇంటిగ్రేటెడ్ మార్కెట్' భవనాన్ని, రూ.10.2 కోట్లతో నిర్మించిన స్మార్ట్ క్లాస్ రూమ్ ను, సుభాష్ నగర్ పాఠశాలలో రూ.10.2 కోట్లతో నిర్మించిన స్మార్ట్ డిజిటల్ క్లాస్ ను కేంద్ర మంత్రులు ఖట్టర్, బండి సంజయ్ చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. మరోవైపు కరీంనగర్ బైపాస్ రోడ్డు వద్దనున్న డంప్ యార్డ్ తో స్థానిక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రజల పడుతున్న ఇబ్బందులను దూరం చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంకల్పించారు. అందులో భాగంగా ఎల్లుండి కరీంనగర్ కు వస్తున్న మనోహర్ లాల్ ఖట్టర్ ను డంప్ యార్డ్ ను సందర్శించేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా డంప్ యార్డ్ నుండి ప్రజలు పడుతున్న ఇబ్బందులను అధిగమించేలా కేంద్ర మంత్రులు ఒక ప్రకటన చేసే అవకాశాలున్నాయి. దీంతోపాటు తొలిసారి హర్యానా మాజీ సీఎం, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కరీంనగర్ వస్తుండటంతో... హౌజింగ్ బోర్డు కాలనీలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్ తోపాటు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా హాజరుకానున్నట్లు అధికార వర్గాలు తెలిపారు. మరోవైపు కరీంనగర్ సమగ్ర అభివృద్ధి కోసం మరిన్ని ప్రణాళికలను రూపొందించిన బండి సంజయ్, సునీల్ రావు వీటి అమలు కోసం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ సహకారం కోరనున్నట్లు సమాచారం.

